# మొంథా తుఫాను వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రాష్ట్ర మంత్రి స్వామి





ప్రజలకి చేరువ

మొంథా తుఫాను ప్రభావాన్ని ప్రజలు తేలికగా తీసుకోకూడదని ,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.మొంథా తుఫాను నేపథ్యంలో మంగళవారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ తో కలసి సింగరాయకొండ మండలంలోని తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తూ తుఫాన్ పరిస్థితులపై అధికారులతో సమీక్షించారు. తొలుత ఊళ్ళపాలెం పల్లెపాలెంను సందర్శించి జోరు వానలో గ్రామస్థులతో మాట్లాడుతూ,ఇళ్ళ కు వెళ్లి తుఫాన్ నేపథ్యంలో వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ వారిని అప్రమత్తం చేయడం జరిగింది. ఆందోళన చెందవద్దని, అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉందని మంత్రి ఈ సందర్భంగా గ్రామస్తుల్లో భరోసా కల్పించారు. అనంతరం పాకల చెల్లెమ్మగారిపాలెం లో ఏర్పాటుచేసిన తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాల పై తుఫాన్ బాధితులతో మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం అన్నీ ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వెళ్లరాదని,అధికారులకు సహకరిస్తూ తుఫాన్ ప్రభావం తగ్గేవరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.అనంతరం పాకల బీచ్ ను సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించి, అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి మీడియాతో మాట్లాడుతూ, మొంథా తుఫాను ప్రభావం ప్రజలపై పడరాదన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. అధికార యంత్రాంగం చేపడుతున్న తుఫాన్ ముందస్తు ఏర్పాట్లుపై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు వీడియో,టెలి కాన్ఫరెన్స్ ల ద్వారా సమీక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరగరాదని జిల్లా యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పాకల చెల్లెమ్మగారిపాలెం లో ఏర్పాటుచేసిన తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, ఈ పునరావాస కేంద్రంలో ఉన్నవారు అధికారులు చేస్తున్న సహాయక చర్యలపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా రక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఎక్కడైనా ప్రజలకు ఇబ్బంది కలిగితే వెంటనే వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు.తుఫాన్ నేపథ్యంలో అవసరమైతే తప్పనిచ్చి ప్రజలు బయటకు రావద్దని మంత్రి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు. అన్నీ గ్రామాల్లో మెడికల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గర్భవతులకు , వయస్సు పైబడిన వారికి ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే వారిని వెంటనే వైద్యశాలకు తరలించేలా ఏర్పాట్లు కూడా చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. తుఫాన్ సహాయక చర్యల్లో ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ మీడియాతో మాట్లాడుతూ, మొంథా తుఫాను సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రకాశం జిల్లా ప్రత్యేక అధికారిగా జిల్లాలో తుఫాన్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగానికి సపోర్ట్ గా ఇక్కడికి రావడం జరిగిందన్నారు. మంత్రి తో కలసి పలు గ్రామాల్లో పర్యటించి ఇక్కడి పరిస్థితులను తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రభుత్వం తీరప్రాంతా గ్రామాల్లోని మత్స్యకారులను సముద్రంలోకి వేటకు వెళ్లకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉంచడం జరిగిందన్నారు. తుఫాన్ నేపథ్యంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వారికి భోజనం, తాగునీరు సక్రమంగా అందుతున్నాయా లేదా, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేసారా లేదా అలాగే గ్రామాల్లో వర్షం నీరు నిలిచిందా లేదా పరిశీలించడం, నీరు నిలిచి వుంటే ఆ నీటిని తొలగించడం వంటి కార్యక్రమాలు పటిష్టంగా జరుగుచున్నవా లేదా పరిశీలించడం జరుగుచున్నదన్నారు. ఈ రోజు రాత్రికి మొంథా తుఫాను తీరం దాటే అవకాశం ఉన్నందున ఈ లోపు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, తుఫాన్ అనంతరం ఎక్కడెక్కడ నష్టం జరిగింది, పునరావాస కేంద్రానికి తరలించిన ప్రజలను తిరిగి వారి ఇంటికి సురక్షితంగా తరలించడం వంటి ఏర్పాట్లు పై ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతానికి తుఫాన్ సహాయక చర్యలు జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలతో కూడా మాట్లాడటం జరుగుచున్నదని, వారు కూడా ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ,మంత్రి ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నారని, వారి సూచనలు పాటిస్తూ తుఫాన్ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తెసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి వెంట ఆర్ డి ఓ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షక భటులకే రక్షణ లేదు.

- ప్రకృతి వైపరీత్యాలలో ప్రజా రక్షణే ప్రధానంగా విధులు.
- బిక్కు బిక్కుంటూ వీధుల నిర్వహణ
- రక్షక భట నిలయం పునరుద్ధరణ కి ప్రజల విన్నపం.







సింగరాయకొండ : ప్రజలకి చేరువ

ఇల్లు కుటుంబం గురించి పట్టదు ప్రభుత్వ ఆదేశాలు అధికారుల మార్గదర్శనం ప్రధానంగా శాంతి భద్రతల పరిరక్షణ ప్రకృతి వైపరీత్యాలలో ప్రజా రక్షణ ప్రాణ ఆస్తి పరిరక్షణే ధ్యేయంగా పనిచేసే రక్షక భట నిలయానికి రక్షణ లేకుండా పోయింది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ సర్కిల్ సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిస్థితి ఇది. 16 వ జాతీయ రహదారి పై ఉన్న రైల్వే స్టేషన్ కూడలి గ్రామం లో ఎంతో పురాతన మయినది ఈ రక్షక భట నిలయం. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనం ఏ శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ ప్రజారక్షణ బాధ్యతలు నిర్వహించే సిబ్బంది దాని లోనే తల దాచుకుంటూ భయం గుప్పిట్లో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు. ఇంత కాలం రక్షక భట నిలయం లో భవనం పరిస్థితి, ప్రాంగణం పరిస్థితి ఎవరికి తెలియదు. రక్షక భట నిలయం గదా ఏమంటే ఎవరికి కోపం వస్తుందో అని ప్రజలు కూడా దాన్ని ప్రస్తావించేవారు కాదు. కానీ మంగళవారం మొద తుఫాను ప్రభావం కారణంగా ప్రభుత్వ, పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాలతో తీర ప్రాంత గ్రామాలలో ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టానికి తావు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని వచ్చిన ఆదేశాలతో సింగరాయకొండ పోలీస్ లు సర్వసన్నద్ధంగా ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొని ప్రజల రక్షణే ప్రధానంగా విధులు నిర్వహించే పనిలో నిమగ్నం అయ్యారు. ఇంతలో సింగరాయకొండ నుండి ఒంగోలు వైపు వెళ్ళే మార్గం లో రోడ్డుకి అడ్డంగా పెద్ద చెట్టు పడి పోయిన సమాచారంతో పోలీస్ లు అక్కడ చెట్టు తొలగించే పనిలో పడ్డారు. ఇదిలా ఉంటే ఊళ్ల పాలెం రోడ్డు లో రోడ్డుకి ఇరువైపుల పెద్ద పెద్ద చెట్లు రోడ్డుకి అడ్డంగా పడి పోవడం తో హుటాహుటీన పోలీస్ స్టేషన్ లో ముందు జాగ్రత్యగా సిద్ధంగా ఉంచిన జె సి బి ల సహాయంతో వెంటనే వాటిని తొలిగించి రాకపోకల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే సామాజిక సేవ సరే తమ రక్షక భట నిలయం గురించి మాత్రం ఆదమరిచారు. ఈ రోజు కురిసిన వర్షానికి రక్షక భట నిలయం ప్రాంగణం జలమయం అయింది. ట్రంక్ రోడ్డు నుండి రక్షక భట నిలయం లోనికి వెళ్లాలంటే అడుగు అడుగున్నర పైనే నీటిలో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి చూసిన జర్నలిస్ట్ లకు మనసు చివుక్కన్నది. అందరి క్షేమం, రక్షణ, భద్రత గురించి ఆలోచించి ఇల్లు, వాకిలి కుటుంబం గురించి కాకుండా ప్రజా రక్షణే ప్రధానంగా సేవలు అందించే రక్షక భటుల రక్షణ గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రక్షక భట నిలయం లోనికి వెళ్లాలంటే భయం ఎప్పుడు ఏమి జరగ తుందో అని బిక్కు.బిక్కు మంటూ విధులు నిర్వహించాల్సిందే. నిరంతరం ప్రజా రక్షణకొరకు సేవలు అందించే రక్షక భటుల రక్షణ కి ప్రాధాన్యం ఇచ్చి చర్యలు తీసుకోవాలని ప్రజలు, జర్నలిస్ట్ లు రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

## సుడిగుండం లాగా భైరవకోన జలపాతం : సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్

- కుండపోతు వర్షంలో భైరవకోన చేరుకున్న : సిఐ భీమా నాయక్





చంద్రశేఖరపురం : ప్రజలకి చేరువ

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్యాట కేంద్రం భైరవకోనకు భైరవకోనలోని జలపాతం ఉధృతంగా భయంకరంగా ప్రవహిస్తుందని దయచేసి భక్తులు పర్యాటకులు మొంత్త తుఫాన్ తగ్గేవరకు బైరకొనుకు ప్రవేశం లేదని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం బీమా నాయక్ తెలియజేశారు మంగళవారం కొండపోతంగా వర్షం కురుస్తున్నప్పటికీ సిఐ భీమా నాయక్ భైరవకోన చేరుకుని అక్కడ పరిస్థితి వాటర్ ఫాల్స్ ను జలపాతం సందర్శించి అనంతరం సమీక్షించారు సందర్భంగా సిఐ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జలపాతం భయంకరంగా బండరాళ్లతో ఉగ్రరూపంగా ఉధృతంగా ప్రవహిస్తుంది కావున బైరవకొనుకు వచ్చే భక్తులు పర్యాటకులు తుఫాను మరియు భారీ వర్షాలు తగ్గే వరకు భైరవకోనకు దయచేసి ఎవరు రావద్దని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## 32 మంది ఎస్టీ కుటుంబ సభ్యులను పునరావస్ కేంద్రాన్ని తరలించిన ఎమ్మార్వో ఆంజనేయులు

టంగుటూరు : ప్రజలకి చేరువ





మండలం లోని జయవరం గ్రామంలో గుడిసెల లో ఉన్న 32 మంది ఎస్టి కుటుంబ సభ్యులు ను జయవరం లోని రిలీఫ్ సెంటర్ కి తరలించారు అందరికీ భోజనం వైద్యం మంచినీళ్లు అన్ని సదుపాయాలు సమకూర్చారు అందులోని 9 నెలల గర్భిణి ని సొంత కారులో టంగుటూరు లోని పి హెచ్ సి కి కేంద్రానికి తరలించి ఆమెకు ప్రత్యేకమైన సదుపాయాల సమకూర్చి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే మీ దగ్గరలో ఉండే అధికారులకు తెలియపరచుకోవాలని తాసిల్దార్ అన్నారు. అంతేకాకుండా తుఫాన్ కారణంగా పంచాయతీల ను పర్యవేక్షించే అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల తహశీల్దార్ ఆంజనేయులు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనాథ్ ఎంపీడీవో దేవసేన కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## వాగులను పరిశీలిస్తున్న టిడిపి నేతలు

కనిగిరి : ప్రజలకి చేరువ



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర వర్షపు నీరు ఎక్కడ అడ్డంకులు లేకుండా ప్రవహిస్తున్నాయని టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. తుఫాన్ కారణంగా పట్టణంలో ఆయన వాగులను టిడిపి నాయకులతో కలిసి వారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వెంటనే అధికారులకు తెలియపరచాలని ఆయన అన్నారు. పరిశీలించిన వారిలో ఆయన వెంట పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కో క్లస్టర్ ఇంచార్జ్ ఉండేలా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

